andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
నిజామాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 1 సెప్టెంబరు 2025



బహురూప గణేశ

- వివిధ రూపాల్లో ఆకట్టుకుంటున్న బొజ్జ గణపయ్యలు
- ఒక్కో మండపంలో ఒక్కో రూపం
- పోటాపోటీగా మండపాల అలంకరణ

జిల్లా వ్యాప్తంగా గణేశ్ ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. వాడవాడలా ఏర్పాటు చేసిన మండపాల్లో విఘ్నేశ్వరుడు విభిన్న రూపాల్లో కొలువుదీరి భక్తుల పూజలందుకుంటున్నారు. ఒక్కో మండపంలో ఒక్కో రూపంలో గణనాథుడు దర్శనమిస్తున్నాడు. మండపాల్లో ఒకరికి మించి ఒకరు అలంకరణ చేశారు. గణనాథులను చూసేందుకు ప్రజలు తరలివస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్)



నగరంలో నెలకొల్పిన పద్మనాభ స్వామి రూపంలో గణనాథుడు

ఖిల్లారోడ్‌లో చిరుధాన్యాలతో అలంకరణ ..



పోచమ్మగల్లీలో ఏర్పాటు చేసిన 60 ఫీట్ల మట్టి గణపతి



డిచ్‌పల్లిలో శివాజీ మహరాజ్ వినాయకుడు



నగరంలోని ఈద్గారోడ్‌లో మట్టి ప్రమిదలతో..



బురుడుగల్లీలో పసుపు కొమ్ములతో అలంకరణ



వర్ని చౌరస్తాలో విభూతితో అలంకరణ



బురుడుగల్లీలో..



దేవి థియేటర్ రోడ్‌లో..

వరద బాధితులకు ఎంపీ అర్వింద్ నిధుల కేటాయింపు

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలో వర్షలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులకు ఎంపీ ధర్మపురి అర్వింద్ తన ఎంపీ ల్యాడ్స్ నుంచి 10లక్షల రూపాయల నిధులను కేటాయించారు. గత వారం నుంచి భారీ వర్షాలు కురిసి వరదలు పోటెత్తడంతో కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో పంటలు, రోడ్లు, ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఈ నేపథ్యంలో ఎంపీ అర్వింద్ తన ఎంపీ ల్యాడ్స్ నుంచి 10లక్షలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో 10లక్షలు కేటాయించడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ఎంపీని అభినందించారు.

దేవతా విగ్రహాల ఎదుట పిల్లుల బలి!

- క్షుద్ర పూజల కోసమే బలిచ్చి ఉంటారని మిర్దాపల్లి గ్రామస్థుల అనుమానం

6

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం..

- మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు

ధర్పల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ముంపునకు గురైన గ్రామాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఇటీవల ముంపునకు గురైన వాడి, నడిమితండా, బీరప్ప తండాలను ఆయన ఐడీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్‌నాయక్, మాజీ జడ్పీటీసీ బేల్దారి గోపిలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబాల వివరాలను నమోదు చేయాలని ఆయన సూచించారు. విద్యుత్, రోడ్లు, మంచి నీటి వ్యవస్థ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అసెంబ్లీ జరుగుతున్నందున ఈ విషయాన్ని ప్రభుత్వంతో చర్చించి బాధితులకు ఆర్థిక సహాయం అందేలా చూస్తామన్నారు. పాడైన రోడ్లను, దెబ్బతిన్న ఇండ్లను, పంట పొలాలను ఆయన పరిశీలించారు. ముంపు గ్రామాల్లో భయానక పరిస్థితి నెలకొందని కుటుంబాలకు కుటుంబాలే వీధిన పడాల్సి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు గ్రామంలో వాటర్ ట్యాంకుల ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్, మాజీ సర్పంచులు మిట్టపల్లి గంగారెడ్డి, బేల్దారి కృష్ణ, పార్టీ అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య, పప్పాల సుభాష్, సురేందర్‌గౌడ్, శ్రీధర్, లొక్కిడి రాములు, తదితరులు ఉన్నారు.



ధర్పల్లి మండలంలో కోతకు గురైన రోడ్డును పరిశీలిస్తున్న మండవ



'స్థానిక' ఎన్నికలపై బీజేపీ నజర్



గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తాచాటి జోష్ మీదున్న భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు వ్యూహరచన చేస్తోంది. స్థానిక ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచి జిల్లా పరిషత్‌తో పాటు మెజార్టీ ఎంపీపీ స్థానాలను గెలుచుకోవడంతో పాటు సర్పంచ్ ఎన్నికల్లో సైతం సత్తా చాటాలనే ఆ పార్టీ ముందుకు సాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటితే రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి జిల్లాలో పట్టు సాధించేలా పార్టీ కసరత్తు చేస్తోంది.

- అభ్యర్థుల ఎంపికపై ఎంపీ అర్వింద్ ప్రత్యేక శ్రద్ధ
- ఇప్పటికే రెండుసార్లు పూర్తయిన సర్వేలు
- గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంపై బీజేపీ కసరత్తు

నిజామాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాబోజే స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ జిల్లా నాయకులు దృష్టి పెట్టారు. అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. ఎంపీ అర్వింద్ ధర్మపురి జిల్లా పరిషత్‌ను గెలిపించుకొని అధిష్ఠానానికి గిఫ్ట్ ఇస్తానని ఇటీవల ఆయన జన్మదిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడి సాక్షిగా ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చ జరుగుతోంది. ఎంపీ అర్వింద్ సైతం జిల్లా పరిషత్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటు న్నారు. అభ్యర్థుల ఎంపికతో పాటు అన్ని వ్యవహారాలలో అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే జడ్పీటీసీ అభ్యర్థుల విషయంలో రెండుసార్లు సర్వేలు నిర్వహించగా త్వరలో మూడో సర్వే నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

జిల్లాలో భారీగా పెరిగిన బీజేపీ ఓటు బ్యాంక్..

2019 పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో బీజేపీ ఓటు బ్యాంక్ భారీగా పెరిగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు నియోజకవ ర్గాల్లో రెండు నియోజకవర్గాల్లో బీజేపీ ఎమ్మెల్యేలు గెలుపొందారు. ఆర్మూర్‌లో బీజేపీ అభ్యర్థి పైడి రాకేష్‌రెడ్డికి 71వేల 651 ఓట్లు రాగా రెండో స్థానంలో ఉన్న కాంగ్రెస్ 42వేల ఓట్లకే పరిమితం అయ్యింది. బాల్కొండలో బీజేపీకి సుమారు 30వేల ఓట్లు వచ్చాయి. బోధన్ నియోజకవర్గంలో సైతం బీజేపీ అభ్యర్థికి 33వేల ఓట్లు వచ్చాయి. నిజామాబాద్ రూరల్‌లో బీజేపీ అభ్యర్థికి 48వేల ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థికి 53వేల ఓట్లు వచ్చాయి. అర్బన్‌లో బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ 16వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. పార్లమెంట్ స్థానానికి వచ్చేసరికి ఆర్మూర్ నియోజకవర్గంలో బీజేపీకి 53 శాతం ఓట్లు రాగా బాల్కొండలో బీజేపీకి 50 శాతం ఓట్లు వచ్చాయి. బోధన్‌లో 41 శాతం ఓట్లు రాగా రూరల్ నియోజకవర్గంలో 53 శాతం, నిజామాబాద్ అర్బన్‌లో 48 శాతం ఓట్లు బీజేపీకి వచ్చాయి. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎంపీ అర్వింద్ లక్షా 8వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు.

ఎన్నికలపై ఎంపీ ప్రత్యేక దృష్టి

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా రెండుసార్లు గెలుపొందిన ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రత్యేక దృష్టిని పెట్టారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలతో పాటు బాన్సువాడ నియోజకవర్గంలోని ఆరు మండలాలపై ఆయన ప్రత్యేక దృష్టి పెట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలుచుకునేందుకు కసరత్తులు చేస్తున్నారు. జిల్లా పరిషత్‌ను గెలుచుకోవడంతో పాటు ఎంపీటీసీలను గెలిచి మెజార్టీ ఎంపీపీ స్థానాలు, అధిక సర్పంచ్ స్థానాలను గెలుచుకొని అధిష్ఠానం దృష్టిలో తన సత్తా ఏమిటో నిరూపించుకునేందుకు ఆయన ఈ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకుంటు న్నారు. అందుకు అనుగుణంగా గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ఇప్పటికే ఎంపీటీసీ స్థానానికి ఒకరు చొప్పున ఇంచార్జిలను నియమించారు. సర్పంచ్‌తో పాటు జడ్పీటీసీ స్థానానికి సైతం ఒక ఇంచార్జిని, నియోజకవర్గానికి ఒక ఇంచార్జిని నియమించి పార్టీ కోసం పనిచేసే వారితో పాటు సర్వేలలో ఎవరివైపు మొగ్గు ఉంటే వారికే టికెట్లు ఇచ్చేలా సర్వేలు చేయిస్తున్నారు. ఎంపీ అర్వింద్ సొంతంగా ఇప్పటికే రెండుసార్లు సర్వేలు నిర్వహించారు. మూడో సర్వేను త్వరలో నిర్వహించనున్నారు. జడ్పీటీసీ సీట్లకు మాత్రం భారీగా పోటీ ఉండగా ఆయన స్వయంగా రంగంలోకి దిగి సీట్లు ఇవ్వనున్నారు. ఎంపీటీసీ, సర్పంచ్‌లకు మాత్రం స్థానిక నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎమ్మెల్యేలు అభ్యర్థులను నిర్ణయించేందుకు ఆయన వారికే అప్పగించినట్లు తెలుస్తోంది.

పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలను గెలుచుకున్న బీజేపీ..

ఇటీవల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక జరిగిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్యంగా బీజేపీ 2 స్థానాలను గెలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ సీటైన పట్టభద్రుల ఎమ్మెల్సీతో పాటు పీఆర్‌టీ యూకు కంచుకోటగా ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం బీజేపీ గెలుచుకోవడం వెనుక జిల్లాలో బీజేపీ బలంగా ఉందనే సంకేతాలు వచ్చాయి. జిల్లాలోని బీజేపీ కార్యకర్తలు, నాయకులు పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీని గెలిపించుకు నేందుకు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అర్వింద్ సైతం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి ఎక్కువ ఓట్లు పడేలా శ్రేణులలో ఉత్తేజం నింపారు. జిల్లా నుంచే పట్ట భద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు పడ్డట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ఓట్లే కీలకం కానుండగా బీజేపీలో ఎక్కువగా యువతనే ఉండటం ఆ పార్టీకి కలిసివచ్చే అంశం.

నిమజ్జన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- రోడ్లపై గుంతలను పూడ్చాలి
- పోలీసు కమిషనర్ సాయిచైతన్య

ఆర్మూర్ టౌన్, ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన శోభాయాత్రతో పాటు నిమజ్జనం స్థలంలో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సీపీ సాయిచైతన్య అధికారులకు ఆదేశించారు. ఆదివారం పట్టణంలోని గణేష్ శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై ఏర్పడిన గుంతలను మరమ్మతులు చేపట్టాలని అలాగే భారీగా జనసమూహం ఏర్పడే ప్రాంతంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించేలా చూసి ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్‌ను కఠినంగా అమలు చేయాలన్నారు. కీలక జంక్షన్‌ల వద్ద ప్రత్యేక బృందాలను మోహరించాలని తెలిపారు. అలాగే గూండ్ల చెరువు నిమజ్జన ఘాట్ వద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. సీపీ వెంట ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, మున్సిపల్ సిబ్బంది చందు, తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జన ఘాట్‌ను పరిశీలిస్తున్న సీపీ సాయిచైతన్య

షెడ్యూల్ విడుదల

- ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు షెడ్యూల్ విడుదల
- స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

నిజామాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మరో కీలక అడుగు పడింది. సెప్టెంబర్‌లోనే ప్రభుత్వం స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీపీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల మార్పులు చేర్పులపై షెడ్యూల్ విడుదల చేసింది. నియోజకవర్గాల వారీగా పోలింగ్ కేంద్రాల జాబితాను రూపొందించాలని ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఇప్పటికే గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం ఈనెల 2 ఓటర్ల తుది జాబితాను ప్రకటించనుంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఈనెల 6న పోలింగ్ కేంద్రాల వారీగా ఎంపీటీసీ, జడ్పీటీసీల డ్రాఫ్ట్‌ను ఎంపీడీవోలు విడుదల చేయనున్నారు. ఈనెల 8న రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో నిర్వహించనున్నారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు ఈనెల 9వ. తేదీన వచ్చిన అభ్యంతరాలపై సమీక్షించనున్నారు. ఈనెల 10న పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించనున్నారు. జిల్లాలో 31 జడ్పీటీసీ స్థానాలు ఉండగా, 307 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో 27 జడ్పీటీసీ స్థానాలకు 299 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత జిల్లాలో కొత్త మండలాలు ఏర్పడడంతో పాటు ఎంపీటీసీ స్థానాలను పునర్విభజన చేశారు. పెరిగిన కొత్త మండలాలకు అనుగుణంగా 31 జడ్పీటీసీ, 307 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బీసీ కులగణన తప్పుల తడక

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన బీసీ కులగణన లెక్కలు తప్పుల తడకగా ఉన్నాయని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం వెల్లడించిన గణంకాల ప్రకారం హిందూ బీసీలు 46.25 శాతం అని ముస్లిం బీసీలు 10.8 శాతం అని తేల్చి ముస్లింలను బీసీ వర్గంలోకి చేర్చి బీసీ హక్కులను కాలరాసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇది బీసీ డిక్లరేషన్ బిల్లు కాదని ముస్లిం డిక్లరేషన్ బిల్లు అని అన్నారు. మతపరమైన రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మతం ఆధారంగా ఇచ్చే రిజర్వేషన్‌ను ఎప్పటికి అంగీకరించలేమని 42 శాతం మొత్తం రిజర్వేషన్ బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ప్రేమ ఉంటే ముస్లింను 10 శాతం బీసీ రిజర్వేషన్ నుంచి తొలగించాలని అన్నారు. వక్ఫ్ ఆస్తులను బీసీలకు పంచిపెట్టే దమ్ము రేవంత్ సర్కార్‌కు ఉందా అని ఎమ్మెల్యే ప్రశించారు.

పాఠకులకు గమనిక

భారీ వర్షాలతో రోడ్లు, రైల్వే మార్గాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ కారణంగా ఆదివారం మ్యాగజైన్‌ను అందించలేకపోయాం. సెప్టెంబరు 1, 2025 సోమవారం సంచికతో సండే మ్యాగజైన్‌ను అందుకోగలరు.

\- మేనేజ్‌మెంట్


సాలూరాలో పాడైన సోయాపంట


కోస్లీలో వరద నీటిలో తేలిన కోళ్ల ఫారం


వరదలకు దెబ్బతిన్న మిట్టాపూర్ రోడ్డు


కందకుర్తి బ్రిడ్జి

వరద ఉధృతిలో నీట మునిగిన పంటలు

» వేలాది ఎకరాలలో నష్టపోయిన పంటలు » నీటిలో తేలిన కోళ్ల ఫారం » మిట్టాపూర్, అల్జాపూర్‌లకు రాకపోకలు

రెంజల్/సాలూర/నవీపేట/రెంజల్,ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): కష్టాన్ని ఇష్టంగా నమ్ముకున్న రైతుల పాలిట వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. గత నాలుగైదు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి వరద ఉధృతికి చేతికొచ్చిన పంటలు పూర్తిగా నేల మట్టం కావడంతో రైతుల కష్టం నీళ్లపాలైంది. వరుణ దేవుడు కరుణించి పంటలు రక్షించాలని కోరుకున్న రైతులకు భారీ వర్షం శాపంగా నిలిచింది. వేలాది ఎకరాలు నీట మునిగి తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. వరినే నమ్ముకున్న రైతుకు ప్రకృతి పగబట్టి విషాదాన్ని మిగిల్చింది. రెంజల్ మండలంలోని నీలా, కందకుర్తి, బోర్గాం, తాడ్‌బిలోలి గ్రామాలలో సుమారు 25వేల ఎకరాలలో వరి, సోయాపంటలు నీట మునిగాయి. ఎకరానికి సుమారుగా 20 నుండి 25వేలు వెచ్చించి పెట్టుబడి పెట్టిన రైతులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. పంటలు కోతకు వచ్చే తరుణంలో వర్షం తీవ్ర నష్టం వాటిల్లింది. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సోయా పంటకు చేతికి వచ్చే తరుణంలో పూర్తిగా నీట మునగడంతో పంట మొత్తం చేతికి రాకుండా పోయింది. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు ప్రకృతి ప్రకోపంతో తీవ్ర నష్టాన్ని మిగిల్చడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్న రైతులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. నేటి వరకు తక్షణ సహాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నెలలో రెండు సార్లు పంట నీట మునగడంతో అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులకు పూర్తిగా నష్టాల్లో ముంచెత్తింది. నెల వ్యవధిలో నీట మునిగిన పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకపోవడంతో రెండో సారి నీట మునిగిన పంటలకు అయిన నష్టపరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. వరద ఉధృతితో ట్రాన్స్‌ఫార్మర్‌లు ధ్వంసమయ్యాయి.పంట పొలాలకు వెళ్లే రోడ్లు ధ్వంసమయ్యాయి.ప్రభుత్వం తక్షణసహాయంకింద రైతులకునష్టపరిహారాన్ని అందించాలన్నారు.

● నీట మునిగిన సోయా: మహ్మద్ రసూల్, కందకుర్తి

చేతికి వచ్చే పంటలను నీట ముంచేసి తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని మహ్మద్ రసూల్ అన్నారు. కందకుర్తి గ్రామానికి చెందిన మహ్మద్ రసూల్ 12ఎకరాలలో సోయాపంటను సాగు చేశాడు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న చేనులో 12ఎకరాల సోయా వేసి తీవ్ర నష్టాన్ని చవిచూశారు. మూడు రోజులుగా పూర్తిగా నీటమునగడంతో పంట మొత్తం చేతికి అందకుండా పోవడంతో ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలి. సాలూరలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ఉధృతికి మంజీర పరివాహక ప్రాంతాలలో ఉన్నటువంటి గ్రామాలను ముంచెత్తిన విషయం అందరికి తెలిసిందే. వారి కష్టాలను తెలుసుకున్న బోధన్ లయన్స్ ప్రతినిధులు దాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్రమ ంలో లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర్ రావు, చక్రవర్తి, సాలూర రాజు, రమణారెడ్డి, గ్రామ పెద్దలు మందర్నా రవి, మాజీ ఎంపీటీసీ శివ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.నవీపేటమండలంలోని మిట్టాపూర్‌లో వరద బాధితులకు ఆదివారం నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. నిజామాబాద్ ఫుడ్ బ్యాంక్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నవీన్ చంటి సుమారు 80 కుటుంబాల వారికి బియ్యంతో పాటు 8రకాల నిత్యవసర సరుకుల కిట్లనుఇంటింటికి తిరిగి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ బ్యాంక్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నవీన్ చంటి, వాలంటీర్లు పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, సురేష్ న్నారు.

నీటిలో తేలిన కోళ్ల ఫారం

నవీపేట మండలంలోని కోస్లీ శివారులో గురువారం రాత్రి వరద నీటిలో మునిగిపోయిన కోళ్ల ఫారం ఆదివారం వరద ఉధృతి తగ్గిపోవడంతో పైకి తేలింది. భారీ వర్షాలకు వరద నీరు రావడంతో కోళ్ల ఫారంలో ఉన్న సుమారు 9వేల కోళ్లు మృతి చెందడంతో 15లక్షల వరకు నష్టం జరిగింది. ఆదివారం మల్కాజ్‌గిరి ఎంపీఈటెల రాజేందర్ బాధిత కోళ్ల ఫారం యాజమాని హరీష్ కుమార్‌కు ఫోన్ చేసి పరామర్శించారు.ప్రభుత్వం నుంచి తగిన పరిహారం అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు బాధితుడు పేర్కొన్నాడు.గత మూడు రోజులుగా జలదిగ్బంధంలో ఉన్న మండలంలోని మిట్టాపూర్, అల్జాపూర్‌లకు ఆదివారం రాకపోకలు ప్రారంభమయ్యాయి. వరద ఉధృతి తగ్గిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు ఉపశమనం పొందారు. వరద ఉధృతి తగ్గగా మిట్టాపూర్, అల్జాపూర్‌లకు వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని ధ్వంసమయ్యాయి. పలుచోట్ల గడ్డి, వ్యర్థాలతో రోడ్లు నిండిపోయాయి. అధికారులు వెంటనే స్పందించి దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేయడంతో పాటు నష్టపోయిన పంటలకు తగిన పరిహారం అందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.రెంజల్‌లో గత మూడు రోజులుగా ఉధృతంగా ప్రవహించిన గోదావరి నది ఎగువ నుండి బాబ్లీ, విష్ణుపురి భారీ వరదతో కందకుర్తి గోదావరి బ్రిడ్జి పూర్తిగా నీటితో మునిగిపోవడంతో ఆదివారం వరద తగ్గడంతో బయటకు తేలింది. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి బయటకు తేలింది. నిత్యం వందల సంఖ్యలో కందకుర్తి బ్రిడ్జి గుండా మహరాష్ట్ర వైపు వెళ్లే ప్రయాణికులు కొంతమేర ఉపశమనం లభించింది.నాలుగైదు రోజుల నుండి కందకుర్తి బ్రిడ్జిపూర్తిగా నీటమునగడంతోఆదివారం గ్రామంలోకి వచ్చిన వరద తగ్గడంతో గ్రామస్థులు ఊపిరిపీల్చుకున్నారు.గ్రామంతో పాటు గోదావరి తీరంలో ఉన్న సీతారాం త్యాగి ఆశ్రమంలోఆవులు సురక్షితంగాఉన్నాయి.రెంజల్ అధిక వర్షాల వల్ల నీట మునిగి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. ఆదివారం మండలంలోని నీలా గ్రామంలో నీట మునిగిన పంటలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ గౌడ్, విఘ్నేష్, ఫసియొద్దీన్, బండారి చిన్నలాలు తదితరులు పాల్గొన్నారు.


సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

తల్లికి తల కొరివి పెట్టిన కూతురు


తల్లి అంత్యక్రియలను నిర్వహిస్తున్న కూతురు

వేల్పూర్, ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): కన్న కొడుకులు లేకపోవడంతో తల్లి మరణిస్తే కూతురే తల్లికి తలకొరివి పెట్టిన వైనం వేల్పూర్ మండలం రామన్నపేట్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాజవ్వ ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. ఆమెకు మగసంతానం లేకపోవడంతో ఆమె కూతురు గజ్జ అనిత తల్లికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. అంత్యక్రియల్లో కొడుకులు చేయాల్సిన కార్యక్రమం అంత కూతురే నిర్వహించింది. తల్లికి కన్నకూతురే తల కొరివి పెట్టిన ఘటనను చూసి గ్రామస్థులు కంటతడి పెట్టారు.

వరద బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి: బీబీపాటిల్


పంటలను పరిశీలిస్తున్న మాజీ ఎంపీ

కోటగిరి,ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): గత నాలుగు రోజుల క్రితం అకాల వర్షాలతో రైతులకు, ప్రజలు తీవ్ర నష్టం వాటిల్లిందని, వరద బాధితులను తక్షణమే ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని జహీరాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర నాయకులు బీబీ పాటిల్ డిమాండ్ చేశారు. పోతంగల్ మండలంలో మంజీర తీర ప్రాంత గ్రామాలలో ఆదివారం ఆయన పర్యటించారు. కల్లూర్, కొడిచర్ల, పోతంగల్, హంగర్గ, కారేగాం, సుంకిని గ్రామాలలో భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. వేలాది ఎకరాలలో పంట నష్టం వాటిల్లడం బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు పంట పొలాలతో పాటు రోడ్లు, ఇళ్లు దెబ్బతిన్నాయన్నారు. వేలాది రూపాయల పెట్టుబడితో పంటలను సాగు చేసిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. ఎకరానికి 30వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించాలన్నారు. దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కోనేరు శశాంక్, హన్మాండ్లు, బాల్‌రాజ్, విజయ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్టు



నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

నవీపేట,ఆగస్టు31(ఆంధ్రజ్యోతి):జిల్లాకేంద్రంలో ఆదివారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా ముందు జాగ్రత్తగా నవీపేటకు చెందిన బీజేపీ, బీజేవైఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఇటీవల బీహార్‌లో ఏఐసీసీనాయకులు రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కేంద్రంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈకార్యక్రమంలో పాల్గొనకుండాముందు జాగ్రత్తగా బీజేపీజిల్లా కార్యదర్శి మైసరాధ,బీజేవైఎంమండలఅధ్యక్షుడు రాజశేఖర్‌లను ముందస్తుఅరెస్టు చేశారు.

వర్షాలకు ఏర్పడిన గుంతలు


ఇస్సాపల్లిలో రోడ్డుపై పడిన గుంతలు

ఆర్మూర్, ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): గత వారం రోజులుగా ఎడతెరుపు లేకుండా కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలమయమై ద్విచక్ర వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఆర్మూర్ నుంచి నందిపేట్ వెళ్లే రహదారిపై ఇస్సాపల్లి శివారులో రోడ్డుపై గుంతలు పగి రాకపోకలకు ఇబ్బందులుగా మారాయి. వర్షాలు పడిన సమయంలో గుం తల్లో నీరు నిలిచి వాహనాలు వెళ్తుండగా ద్వి చక్ర వాహనదారులపై బురదనీరు పడుతు న్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు గుంతలను పూడ్చివేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్ అసత్యపు ప్రచారం

డొంకేశ్వర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఓటు చోరీ చేశారని కాంగ్రెస్ నాయకులు నరేంద్ర మోడీపై అసత్యఆరోపణలు చేస్తున్నారని డొంకేశ్వర్ బిజెపిమండల అధ్యక్షుడు మగ్గిడి చిన్నారెడ్డి ఓప్రకటనలో తెలిపారు.ఇంత పకడ్బందీగా ఎన్నికల సంఘం అధికా రులు ఓటరు జాబితాను పరిశీలన చేయగా ఓటు చోరీ ఎక్కడ జరిగిందని చెప్పాలని అ న్నారు. రాజకీయ లబ్ది కోసమే ప్రజలను కాం గ్రెస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

పది టాపర్‌కు 5 వేల నగదు

ఏర్గట్ల, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదవి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని ఆస్మిహా భానుకి గోర్దేశ్వర సంస్థ వారు రూ.5 వేల నగదును శనివారం సంస్థ అధ్య క్షులు తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణచారి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, వీడీసి సభ్యులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

చేపలు పట్టడానికి వెళ్లి ఒకరి మృతి

మాచారెడ్డి, ఆగస్టు 31(ఆంధ్ర జ్యోతి):మాచారెడ్డి మండలంలోని పోతారం గ్రామానికి చెందిన ఒక రు చేపలు పట్టడానికి వెళ్లి ప్ర మాదవశాత్తు మరణించినట్లు ఎస్సై అనిల్ ఆదివారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉ న్నాయి. గ్రామానికి చెందిన ఉప్ప లవాయి నారాయణ(70) తన కులవృత్తి చేపలు పట్టుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత శనివారం సాయంత్రం గ్రామ శివారులోని ఊర చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చేపలవలలో చిక్కుకుని మరణించాడని తెలిపారు. మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించామని తెలిపారు. వర్షాల కారణంగా మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లో చెరువులు,కుంటలు, వాగులు నిండాయని వాటి వద్ద సెల్ఫీలు తీసుకోవడానికి,ఈతకు, చేపలు పట్టడానికి వెళ్లోద్దని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

రెంజల్,ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రెంజల్ కమాన్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్‌ఐ చంద్రమోహన్ గమనించి గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం రెంజల్ ఆసుపత్రికి తరలించారు. వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

మొక్కజొన్న పంటపై అడవి పందుల దాడి


మొక్కజొన్న పంటను ధ్వంసం పందులు

భిక్కనూరు,ఆగస్టు 31 (ఆంధ్ర జ్యోతి): భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో గల మొక్కజొన్న పంటపై ఆదివారం తెల్లవారుజామునఅడవి పందులు దాడి చేసి పంటను ధ్వంసం చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. రాజాంపేట మండలకేంద్రానికి ఆ ముదాల రమేష్ జంగంపల్లి శివా రులో ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని మొక్కజొన్న పంట వేయ గా గత నెలలో వర్షాలు లేక ట్యాంకర్ల ద్వారా నీరందించాడు. గత వారంలో అధిక వర్షాల కారణంగా పంట మొత్తం నీరు నిలువగా ప్రస్తుతం అడవి పందులు దాడి చేసి దాదాపు ఎకరాకు పైగా పంటను నష్టం చేశాయని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకొని నష్టపరిమారం అందించాలని కోరారు.

ట్రాన్స్‌కో ఏఎల్ఎం టూల్ కిట్ బ్యాగ్‌లో పాము

» బ్యాగ్ జిప్ ఓపెన్ చేయగానే బుసలు కొట్టిన పాము
» కాచాపూర్ సబ్‌స్టేషన్‌లో ఘటన


బ్యాగులో ఉన్న పాము

భిక్కనూరు, ఆగస్టు 31(ఆంధ్ర జ్యోతి): అకాల వర్షాల నేపథ్యంలో విద్యుత్ సిబ్బంది గ్రామంలో నెల కొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించడానికి టూల్ కిట్ బ్యాగ్‌లోని సామానును తీసుకోవడానికి బ్యాగ్ జిప్‌ఓపెన్ చేయగానే దాదాపు ఐదు ఫీట్ల పాము బుసలు కొట్టడంతో భయాందోళనకు గురైన సంఘటన ఆదివారం భిక్కనూరు మండలంలోని కాచాపూర్ సబ్‌స్టేషన్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కామారెడ్డికి చెందిన సంజీవులు ఏఎల్ఎంగా పనిచేస్తున్నాడు.గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించ డానికి సబ్‌స్టేషన్‌లోని కంట్రోల్ రూంలో ఉన్న టూల్ కిట్ బ్యాగ్‌ను తీసి అందులోని సామానును తీసుకోవడానికి బ్యాగ్ జిప్ తీయగానే పెద్దపాము బుసలు కొట్టింది. దింతో షాక్ గురైన అతడు కోలుకొనితోటి సిబ్బందినిపిలిచిబ్యాగులో ఉన్నపామును బయటకు తీసిచంపేశారు.ఆకస్మాత్తుగా బాగులో చూడకుండా చేయిపెడితే తాను పాము కాటుకు గురయ్యే వాడినని, అదృష్టం బాగుండి బయట ప డ్డానని సంజీవులు తెలిపారు. కాగావర్షాకాలం నేపథ్యంలో సిబ్బంది విష పు రుగుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈసంకీర్త్ తెలిపారు.

కాలువలో మృతదేహం లభ్యం


బాలరాజు(ఫైల్)

కామారెడ్డిటౌన్,ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి):కామారెడ్డి పట్టణకేంద్రంలోని జీఆర్‌కాలనీ వద్ద గల కాలువలో శనివారం రాత్రి వ్యక్తి మృతదేహం కుళ్లిన స్థితిలో లభించిందని దేవునిపల్లి ఎస్సై రంజిత్ తెలిపారు. అతని వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించగా కామారెడ్డి మండ లంలోని చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన కరివేపాల బాలరాజు(50)గా గుర్తించామని తెలిపారు. మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని తెలిపారు. బాలరాజు ఈ నెల 27 న ఇంట్లోనుండి బయటకు వచ్చి అప్పటి నుంచి కనిపించ కుండా పోయాడని తెలిపారు. వరదనీటిలో కొట్టుకుని పోయి మరణించినట్లుగా మృతుని కుటుంబీకులు ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసుకుని విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

కోటగిరిలో మెగా వైద్య శిబిరం

కోటగిరి,ఆగస్టు31(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘంలో ఆదివారం బోధన్‌కు చెందిన అమృత ట్రూ లైఫ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. పలువురికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రావు, బీఆర్ఎస్ నాయకులు రవి,కిషన్, శ్యామ్ సుందర్, శంకర్ గౌడ్, నజీర్, సంతోష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పాలాజ్ కర్ర గణపతి దర్శనం కోసం టీఎస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సు

ఏర్గట్ల,ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం నుంచి పాలాజ్ కర్ర గణపతి దర్శనానికై టీఎస్ఆర్టీసి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు మెట్‌పల్లి డిపో మేనేజర్ దేవరాజ్ ఓప్రకటనలో తెలిపారు. ఇట్టిబస్సు మంగళవారం ఏర్గట్ల నుంచి మంగళవారం ఉదయం 6 గంటలకు అందుబాటులో ఉంచుతామని, ఈయాత్రలో భాగంగా కాల్వ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, కదిలి పాపహరీశ్వర్, కల్లూరు సాయిబాబ దేవాలయం, మటీగావ్ కోరడి గణ పతి, పాలాజ్ కర్ర గణపతి ఆలయాలు దర్శించుకోవచ్చని దీనికోసం రూ.500లు చెల్లించాలని, మరింత సమాచారంకై 9959225927 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు

అసోసియేషన్ భవన్‌లో గణపతి హోమం

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బార్ అసోసియేషన్‌భవన్‌లో ఆదివారంగణపతి హో మం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా గణపతి హోమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల కుటుంబ సభ్యులు హోమాన్ని నిర్వహించారు. అ నంతరం అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.ఈ కార్య క్రమంలో సీనియర్ సివిల్ జడ్జిశ్రీదేవి, న్యాయ వాదులు పాల్గొన్నారు.

ముప్కాల్‌లో ఇసుకబట్టి కూలీ మృతి

ముప్కాల్ ,ఆగస్టు31,(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని నల్లూర్ గ్రామంలో గల ఇటుకబట్టిలో పనిచేస్తున్న కూలీ నాగేంద్ర (23) మృతి చెందినట్లు ఎస్సై రజనీ కాంత్ తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా కొత్తపట్టణం మండలం గోవిందపల్లి గ్రామానికి చెందిన నాగేద్ర గత కొన్నేళ్లుగా నల్లూర్ గ్రామంలోని ఇటుకబట్టిలో పనిచేస్తు జీవనం సాగిస్తున్నారు. మోర్తాడ్ మండలం శెట్‌పల్లి గ్రామంలో ఇటుకలోడును ఖాళీ చేసి తిరిగివస్తుండగా ఆదివారం నాగంపేట్ గ్రామ శివారులో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో బుదురు రోజా, చెంచయ్యలకు గాయాలయ్యాయి. నాగేంద్రకు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో నాగేంద్ర భార్య రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మిర్ధాపల్లి గ్రామంలో దేవతలకు, వినాయక మండపానికి పిల్లుల బలి ?



లంబడవ్వ,జులవ్వ వద్ద పిల్లిని బలిచ్చిన దృశ్యం

ఆలూర్, ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండలం మిర్ధాపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం వినాయకుని మండపం వద్ద ఉన్న విగ్రహం ముందర పిల్లికళేబరం రక్తపు మడుగులో ఉంది. రక్తపు గుర్తులు వినాయకుడి విగ్రహంపై అక్కడక్కడ ఉన్నాయి. అయితే ఇది చూసిన చుట్టుపక్కల ప్రజలు కుక్కలు పడేసి ఉంటాయోమె అని పిల్లి కళేబరాన్ని తొలగించారు. ఇది ఇలాగే ఉండగా బెస్తవారు పోచమ్మ, గ్రామ దేవతలకు ప్రతీ ఆదివారం గ్రామ దేవతల గుడిలను ఉదయమే శుభ్రం చేసి పూజలు చేయడం ఆనవాయితీ. ఎప్పటిలాగే ఈ ఆదివారం కూడా ఉదయం 5.30 నుండి 6 గంటల మధ్యలో బెస్త భాస్కర్ అనే వ్యక్తి శుభ్రం చేసి పూజలు చేయడానికి వెళ్ళగా అక్కడ కొత్త పోచవ్వల ఆలయాల క్షేత్రంలో నాలుగు పోచమ్మలు అయిన లంబడవ్వ, ఐదు చేతుల పోచమ్మ, జులవ్వ, మోత్కులవ్వ ఆలయాల ముందు ప్రతీ ఆలయానికి ఒక పిల్లి చొప్పున నాలుగు పిల్లులను బలి ఇచ్చిన దృశ్యాలను చూసి భయంతో బెస్త భాస్కర్ గ్రామస్థులకు చెప్పడంతో అక్కడికీ చేరుకున్న గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఎస్సై రమేష్ విచారణ చేపట్టారు. ఏది ఏమైనా ఇది వీరికి చర్యా అని వెంటనే వా రిని పట్టుకొని శిక్షించాలని ఎస్సైకి గ్రామస్థులు తెలిపారు. వీడీసీలు మాట్లాడుతూ ఈసంఘటనలకు పరిహారం గురించి వేద పండితులను నివారణ కోసం అడగగా వారు గ్రామ దేవతలకు గంగాజలంతో అభిషేకం చేసి పూజలు చేయాలని, సంఘటన జరిగిన వినాయకుడిని ఈ రోజే నదిలో నిమజ్జనం చేయాలని తెలిపారు. దీంతో ఘటన జరిగిన ప్రాంతంలోని గణేషుడిని ఆదివారం నిమజ్జనం చేశారు. వీడీసీలు క్యాషియార్ ఎల్ఐటీ పెద్ద సాయిరెడ్డి, డొకొండ గంగాధర్,సభ్యులు మారంపల్లి మ హిపాల్, బొంబాయి సాయిరెడ్డి, బసకొండ మల్లయ్య, మేర లింబాద్రి, ముద్దుల పెంటన్న,ఆనంద్,గ్రామస్థులు తదితరులున్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం


నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

ఆర్మూర్ టౌన్ , ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ మార్ధుమూర్తిపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యాలను ఖండించారు. అనంతరం రాహుల్‌గాంధీ డౌన్‌డౌన్ అంటు నినాధాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం సమంజాసం కాదని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి నాయక్, కలిగోట ప్రశాంత్, చిన్నారెడ్డి, నవీన్, ప్రసన్నగౌడ్, శ్రీను, రాజేష్, సతీష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

డీజే ఆపరేటర్ల బైండోవర్

జుక్కల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో డీజే దుకాణం యజ మానుల ఆపరేటర్లను జుక్కల్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ నిర్వహించినట్లు జుక్కల్ ఎస్సైనవీన్ చంద్ర పేర్కొ న్నారు. గణేష్ మండపాల వద్ద నిమజ్జనం రోజు డీజే సౌండ్ పెట్టవద్దని ఆపరేటర్లకు సూచించమని ఆయన అన్నారు. డీజే సౌండ్‌తో కొందరికి ఆరోగ్యంకు గురవుతు న్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా విపరీతం సౌండ్ సిస్టంతో ఇతరులు ఇబ్బంది పడకూడదు అని ఉద్దేశంతో డీజే పెట్టవద్దని ఆయన తెలిపారు. నిమజ్జనం రోజు భక్తి భావంతో పండు గలు జరుపుకోవాలని మద్యం సేవించి డ్యాన్సులు చేస్తే వారిని గుర్తించి కేసులు నమోదు చేస్తా మని ఆయన తెలిపారు.

ఒకరి అదృశ్యం

ముప్కాల్ ,ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా మంజులాపూర్ గ్రామంలో మెకానిక్‌గా పనిచేస్తున్న తాళ్లరమేష్ అదృశ్యమైనట్లు ముప్కాల్ ఎస్సై రజనీ కాంత్ తెలిపారు.రమేష్ మెకానిక్‌గా పనిచేస్తు జీవనం సాగిస్తుండగా నాలుగు నెలలక్రితం భార్యతో గొడువపడి తనషాపులోనే ఉంటుఅప్పుడప్పుడు ఇంటికి వెళ్తుండేవాడు.శుక్రవారం నల్లూర్‌లోని తనఅక్క ఇంటికి వెళ్లివస్తానని వెళ్లినరమేష్ కనిపించక పోవ డంతో భార్యచుట్టుపక్కల,బంధువుల ఇళ్లలో వెతికి నప్పటికి కనిపించకపోవడంతో శనివారంభార్య సునీ త స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం తో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

ముప్కాల్, ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): బాల్కొండ మం డల కేంద్రంలోని 9 మంది పేకాట రాయుళ్ళను అరెస్టు చేసినట్లు బాల్కొండ ఎస్సై శైలేందర్ తెలిపారు. ప్రత్యేక తనిఖీలో భాగంగా మండల కేంద్రంలోని ఒక కుల సం ఘం వద్ద పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను పట్టు కుని రూ. 9900 నగదు తో పాటు ఐదు సెల్‌ఫోన్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గంగపుత్ర సంఘానికి నిధుల మంజూరు


పనులను ప్రారంభిస్తున్న సభ్యులు

ఏర్గట్ల,ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గంగ పుత్ర సంఘానికి సీసీ నిర్మించుకోవడానికి ఎస్‌డీఎఫ్ ద్వారా మూడులక్షలు నిధులు మంజూరు కాగా ఆదివారం సంఘస భ్యులు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడతూ నిధుల మంజూరీకి చేసినందుకు గాను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కు మార్‌కు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకు మార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు గడ్డం జీవన్, పన్నాల నర్సారెడ్డి, మేకల సాయన్న, దండె వోయిన సాయికుమార్, గంగపుత్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పలువురికి మొబైల్ ఫోన్‌ల అప్పగింత

ఆర్మూర్‌టౌన్, ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ పలువురి బాధితులకు మొబైల్ ఫోన్‌లను అందజేశారు. ఇటీవల లింగమచారి, గంగాధర్, శ్రీనివాస్ అనే బాధితులు మొబైల్ ఫోన్‌లను పోగొట్టుకోవడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి ఫోన్‌లను బాధితులకు అందజేసినట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

ఉన్నత పాఠశాలలో శ్రమదానం

ఆర్మూర్,ఆగస్టు31,(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం మహాత్మా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు తొలగించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్, సభ్యులు బోజన్న, గణేష్, మధుసుదన్, సుంకె నిశాంత్, శ్యాంసుందర్, గంగారాం, ప్రశాంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటుపుస్తకాల పంపిణీ

కమ్మర్‌పల్లి,ఆగస్టు31,(ఆంధ్రజ్యోతి)మండల కేంద్రంలోని కస్తూర్బాపాఠశాలకు చెందిన విద్యార్థినులకుసుంకెటరాజేశ్వర్ స్మారకార్థం పూర్వవిద్యార్థులు గ్రామయువకులు ఆదివారం నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టా రు.ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు వేముల సాయిరెడ్డి, జైడి బాల కృష్ణ, మహిపాల్,రాకేష్, జితేందర్, మణికంఠ, అఖిల్, రోహిత్‌పాల్గొన్నారు.

మూడు ట్రాక్టర్లు సీజ్


ట్రాక్టర్ల సీజ్ చేసిన అటవీశాఖ అధికారులు

కమ్మర్‌పల్లి, ఆగస్టు 31(ఆంధ్రజ్యోతి):కమ్మర్‌పల్లి రేంజ్ పరిధి రాజన్నసిరిసిల్లా,భీమ్‌నగర్ నార్త్‌బీట్ సెక్షన్, మానాల,చందుర్తి,మల్యాల అటవీపరిధిలో పోడువ్యవ సాయం నిమిత్తం అటవీ భూములు చదును చేస్తున్న మూడు బ్లేడ్ ట్రాక్టర్‌లను సీజ్ చేసి కమ్మర్‌పల్లి రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు కమ్మర్‌పల్లి అటవీక్షేత్రాధాకారి రవీందర్ నాయక్ తెలిపారు.భీమ్‌నగర్ అటవీప్రాంతంలో రుద్రంగి మండలం అడ్డబోరు తండాకు చెందిన మూడు బ్లేడ్ ట్రాక్టర్లు అటవీ భూములు చదును చేస్తున్నట్లు తమకున్న ప్రక్కా సమాచారం మేరకు తమ సిబ్బందిని అలాట్ చేయగా వారు శనివారం రాత్రి అటవీప్రాంతంలో గాలించగా సిబ్బందిని చూసి ట్రాక్టర్లతో పారిపోతుండగా మూడు బ్లెడ్‌ట్రాక్టర్‌లు వర్షం కారణంలో బురదలో కూరుకు పోయి ఉన్నట్లు గుర్తించారు. రుద్రంగి మండలం అడ్డబోరుతండా గ్రామానిక చెందిన ట్రాక్టర్‌లుగా గుర్తించి మర్నాడు ఆదివారం ఉదయం అక్కడికి వెళ్లి జేసీబీ సహాయంతో వాటిని బయటకు తీసుకురాగా అక్రమ పోడుదారలు అడ్డుకున్నారని దీంతో భీమ్‌గల్ పోలీసులు, వేములవాడ అటవీ(పరిధి)శాఖ అధికారుల సహకారంతో ట్రాక్టర్‌లను సీజ్ చేసి కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని అటవీక్షేత్ర కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం పరిధి ఏరెంజ్‌కు వస్తుందో గుర్తించి కేసునమోదుతో పాటు పీడీయాక్ట్ నమోదు చేస్తామని ఎఫ్ఆర్‌వో రవీందర్ నాయక్ తెలిపారు.ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకున్న వారిలో ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకున్నవారిలో చందూరి మల్యాల ఎఫ్ఆర్‌వో ఎండి ఖలీలోద్దీన్, ఎఫ్ఎస్‌వో మల్యాల, కోనరావుపేట్ ఎండి అజీమోద్దీన్, పల్లె శ్రీనివాస్, ఎఫ్‌బీవోలు మౌనిక, సుదర్శన్‌లు ఉన్నారు.



సంచార జాతుల విముక్తి దినోత్సవంలో పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్

కనుమరుగవుతున్న సంచార జాతుల కళలు

» ప్రధాని మోదీ ఆదేశాలతో విముక్తి దినోత్సవం: కె.లక్ష్మణ్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): సంచార జాతుల విన్యాసాలు, హరి కథలు, బుర్ర కథలు వంటి సంప్రదాయ కళలు అంతరించిపోవడం దురదృష్టకరమని బీజేపీ రాజ్యసభ సభ్యుడు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్య కేంద్రంలో నిర్వహించిన సంచార జాతుల విముక్తి దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడారు. ప్రధాన మోదీ సంచార జాతుల విముక్తి దినోత్సవ ప్రాముఖ్యతను గుర్తించి, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అధికారికంగా ఈ వేడుకను జరపాలని ఆదేశించారని తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, హరియాణా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో ఈ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. తాను 1999లో మొదటిసారి శాసన సభ్యుడిగా ఎన్నికైనప్పుడు అసెంబ్లీలో సంచార జాతుల సమస్యలను ప్రస్తావించానని గుర్తు చేశారు. ఆ తర్వాతే అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు సంఘాలతో మాట్లాడి కులాల పేర్లను అధికారికంగా మార్చారని పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కుల గణన ఓటు బ్యాంకు దృష్టితో జరిగిందని, అందులో బీసీలకు, అణగారిన వర్గాలకు న్యాయం జరగలేదన్నారు. కులాల వారీ లెక్కలు అధికారికంగా రావాలంటే కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో జరిగే గణన ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సంచార జాతుల్లో కులాల లెక్కలు అధికారికంగా తేలితే బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి ప్రణాళికలను స్పష్టంగా అమలు చేయవచ్చని లక్ష్మణ్ అన్నారు.

వివరణ ఇచ్చేందుకు 10 రోజుల గడువు ఇవ్వండి

» స్పీకర్‌ను కలిసి కోరిన కడియం, అరికెపూడి, దానం

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు మేరకు జారీ చేసిన నోటీసులపై విచారణకు హాజరై వివరణ ఇచ్చేందుకు తమకు పది రోజుల గడువు ఇవ్వాలంటూ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, అరికెపూడి గాంధీ, దానం నాగేందర్ కోరారు. అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో ఆదివారం ఆయన్ను కలిసిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. మిగిలిన ఎమ్మెల్యేలూ స్పీకర్‌ను కలిసి గడువు కోరనున్నట్లు తెలుస్తోంది. అనంతరం అసెంబ్లీ లాబీల్లో కడియం, అరికెపూడి గాంధీ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడుతూ.. తాము వివరణ ఇచ్చేందుకు స్పీకర్‌ను పది రోజులు గడువు ఇవ్వాలని కోరినట్లు వెల్లడించారు. కాగా.. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లోకి మారిన పది మంది ఎమ్మెల్యేలపైన అనర్హత వేటు వేయాలంటూ గతంలోనే స్పీకర్‌కు ఫిర్యాదు ఇచ్చిన బీఆర్ఎస్.. ఈ అంశంపైన సుప్రీం కోర్టునూ ఆశ్రయించగా.. మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇందులో భాగంగానే పది మంది ఎమ్మెల్యేలకూ స్పీకర్ కార్యాలయం నోటీసులు జారీ చేసింది.

ఆర్ఎఫ్‌సీఎల్ లో లీకేజీలకు ఎవరిది బాధ్యత..?

» రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫ్‌సీఎల్)లో అమ్మోనియా పైప్‌లైన్ వరుస లీకేజీలకు బాధ్యత ఎవరిదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రశ్నించారు. రామగుండంలో ఎరువుల కర్మాగారం నిర్మిస్తే రాష్ట్ర రైతాంగానికి యూరియా సకాలంలో అందుతుందని యూపీఏ ప్రభుత్వం ప్లాంట్ నిర్మాణానికి అనుమతినిచ్చిందని తెలిపారు. ప్లాంటు అవసరాలకు మిషన్ భగిరథ నీరు ఇస్తున్నామని, ఉత్పత్తిలో 50శాతం యూరియాను తెలంగాణకు కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్‌సీఎల్ నుంచే ఈ సీజన్లో రాష్ట్రానికి రావాల్సిన 1.2లక్షల టన్నుల యూరియాను తగ్గించారన్నారు. ప్లాంట్‌లో నిర్మాణలోపాలు, అధికారుల నిర్లక్ష్యంపై సీబీఐతో విచారణ జరిపించాలని కేంద్రానికి లేఖ రాస్తానన్నారు.

కేటీఆర్.. ఓ మానసిక రోగి

ఉపరాష్ట్రపతి ఎన్నికకు యూరియాకు ఏం సంబంధం?.. ఎన్డీఏ అభ్యర్థికే ఓటేస్తామని చెప్పొచ్చుగా?

» నాపై 181 కేసులు బనాయించారు
» ఇల్లు కూల్చేశారు..నన్ను కిడ్నాప్ చేశారు
» చంద్రబాబుతో సంప్రదింపులు అబద్ధం
» 2029లో రాహుల్ గాంధీనే ప్రధాని
» 'ఇండియా టుడే' ఇంటర్వ్యూలో రేవంత్



న్యూఢిల్లీ, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక మానసిక రోగి అని, యూరియా ఇస్తేనే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామనడం పిచ్చికి పరాకాష్ట అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. అనవసరంగా ఇలాంటి నాటకాలు ఎందుకని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతిస్తామని కేటీఆర్ చెప్పవచ్చు కదాని పేర్కొన్నారు. యూరియా ఇచ్చేది కేంద్రమని, అలాంటప్పుడు యూరియా ఇస్తేనే ఇండి కూటమి అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఎలా అంటున్నారని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో తనపై అక్రమంగా 181 కేసులు బనాయించారని, ఆ కేసులే తనకు మెడల్స్ అని చెప్పారు. తెలుగు రాష్ట్రాల తోపాటు తమిళనాడు, కర్ణాటక, గుజరాత్.. ఇలా అనేక రాష్ట్రాల్లో తెలుగు మాట్లాడే ఎంపీలు ఉన్నారని, వారంతా కలసి సుదర్శన్‌రెడ్డిని ఉప రాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇటీవల సీఎం రేవంత్‌ను ఇండియా టుడే ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసింది. అందులో రేవంత్ ఆసక్తికర అంశాలను వెల్లడించారు.

బీఆర్ఎస్ పతనావస్థకు చేరింది..

గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసి బీజేపీని 8 సీట్లలో గెలిపించిందని రేవంత్ చెప్పారు. బీఆర్ఎస్ పుట్టినప్పటి నుంచి ఒక్క పార్లమెంట్ సీటైనా గెలిచిందని, ఇప్పుడు ఘోరంగా పతనావస్థకు చేరిందన్నారు. కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న మెదక్‌లోనూ బీజేపీనే గెలిచిందన్నారు.

కేసులతో ఖతం చేయాలని చూశారు..

ప్రజల కోసం ప్రశ్నించిన ప్రతిసారి తనపై కేసులు పెట్టారని, అలా కేసులు పెట్టిన ప్రతిసారీ తనకు ప్రజల్లో మద్దతు పెరిగిందని రేవంత్ చెప్పారు. "నాపై 181 అక్రమ కేసులు పెట్టారు. ఎప్పటికైనా తన ప్రత్యర్థిని నేనేనని కేసీఆర్‌కు తెలుసు. అందుకే నన్ను హింసించేందుకు అన్ని ప్రయత్నాలు చేశారు. నాపై క్రిమినల్ కేసులు పెట్టి ఖతం చేయాలని చూశారు. ఎన్నికల సమయంలో నా ఇల్లు కూల్చేశారు. నన్ను కిడ్నాప్ చేశారు. మూడు నెలలకే ఎంపీగా గెలిచి ఢిల్లీకి వచ్చా. ఈ రోజు సీఎం అయ్యా" అని తెలిపారు.

రాజకీయ లబ్ధి కోసమే ఆ బిల్లు..

ఏదైనా కేసులో అరెస్టయి 30 రోజులకుపైగా జైలులో ఉన్న సీఎంలు, మంత్రులను పదవి నుంచి తప్పించే బిల్లును రేవంత్‌రెడ్డి తప్పుబట్టారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకే దానిని తీసుకువచ్చారని ఆరోపించారు. "ప్రస్తుతం విపక్ష సీఎంలను టార్గెట్ చేసి కేసులు పెట్టడం చూస్తున్నాం. చిన్న అంశాల్లోనూ 30 రోజులు జైల్లో పెట్టొచ్చు. ఇదేమీ అంత పెద్ద విషయం కాదు. కొత్త బిల్లు చట్టంగా మారాక ఢిల్లీ ఆదేశాలను అమలు చేయకపోతే.. రాష్ట్రాల సీఎంలు ఎవరైనా పదవి వదులుకోవాల్సి వస్తుంది. ఈ అంశంపై యోగి ఆదిత్యనాథ్ సహా బీజేపీ సీఎంలే ఆందోళన చెందుతుంటే.. మిగతా సీఎంల పరిస్థితి ఏమిటి?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అలాగని తానేమీ భయపడటం లేదని, తానెలాంటి తప్పూ చేయలేదని చెప్పారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలానికి మద్దతివ్వకపోతే ఖతం చేయడమే వాళ్లకు తెలుసని ఆరోపించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డిపై అమిత్‌షా వ్యాఖ్యలు అత్యంత దారుణమని మండిపడ్డారు.

చంద్రబాబుతో సంప్రదింపులు అవాస్తవం

2024లో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు సమయంలో చంద్రబాబుతో తాను సంప్రదింపులు జరిపాననేది అవాస్తవ ప్రచారమని రేవంత్ స్పష్టం చేశారు. తానెప్పుడూ అటువంటి ప్రయత్నం చేయలేదన్నారు. అలాంటి రాజకీయాలను రాహుల్ గాంధీ విశ్వసించరని.. ఆయన అలా అనుకుంటే ఎప్పుడో ప్రధాని అయ్యేవారని చెప్పారు. చంద్రబాబు సీనియర్ రాజకీయవేత్త అని, రాజకీయ ఎత్తుగడల్లో ఆయనకు మించిన వారెవరూ లేరని పేర్కొన్నారు. చంద్రబాబును తాను గౌరవిస్తానని, కానీ తనకు పార్టీ, తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. తన రాజకీయ అంచనాలు ఎప్పుడూ తప్పలేదని.. 2029లో రాహుల్ గాంధీనే ప్రధాని అని, కావాలంటే రాసిపెట్టుకోవాలని రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రధాని మోదీకి 2029 ఎక్స్‌పైరీ తేదీ అన్నారు. తాను బీజేపీలో పనిచేయలేదని, ఏబీవీపీలో పనిచేశానని.. బీజేపీ రాజకీయ పార్టీ అని, ఏబీవీపీ విద్యార్థి సంఘమని వివరించారు. తాను ఇప్పుడు కాంగ్రెస్ యూనివర్సిటీలో ఉన్నానని చెప్పారు.

ముందు ప్రేమించా.. సినిమా స్టైల్లో పెళ్లి జరిగింది..

తన ప్రేమ, వివాహంపై రేవంత్ ఆసక్తికర విషయాలు తెలిపారు. "నాది పెద్దలు చేసిన ప్రేమ వివాహం. ముందు నేను ప్రేమించాను. తర్వాత అది అరేంజ్ మ్యారేజ్‌గా మారింది. నా భార్య గీత ఢిల్లీలోని లేడీ శ్రీరాం కాలేజీలో చదువుకుంది. నేను తెలంగాణలో ప్రభుత్వ బడిలో చదువుకున్నాను. మా పరిచయం ఊహించని విధంగా జరిగింది. విజయవాడలో వాజ్‌పేయి సభ జరిగింది. కొందరితో కలసి నేను హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాను. తిరిగి వచ్చే క్రమంలో గీత కుటుంబంతో కలిసి నాగార్జున సాగర్‌లో ఆగాం. అక్కడ గీతతో పరిచయం జరిగింది. అది ప్రేమగా మారింది. చివరికి సినిమా స్టైల్‌లో మా పెళ్లి జరిగింది. టైం దొరికితే మనవడితో ఎంజాయ్ చేస్తా" అని చెప్పారు.

ఒక్కసారి కూడా సిగరెట్ తాగలే..

జీవితంలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా తాను సిగరెట్ తాగలేదని, అది తన విల్ పవర్ అని రేవంత్ చెప్పారు. తాను టీ కూడా తాగేవాడిని కాదని.. విద్యార్థి ఉద్యమాల్లోకి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో అలవాటైందని తెలిపారు. తాను ఫుట్‌బాల్ ఆటగాడినని, రాహుల్ గాంధీ దగ్గర సమయం దొరికినప్పుడల్లా.. ఫిట్‌నెస్‌పై సలహాలు, సూచనలు తీసుకుంటానని చెప్పారు.

ఓటుహక్కును కొల్లగొడుతున్న మోదీ

18 ఏళ్లకు ఓటుహక్కు కల్పించిన రాజీవ్‌గాంధీ.. దానిని కాపాడుకునేందుకు కలిసికట్టుగా పోరాడదాం

» 2029 రాహుల్ ప్రధాని అయ్యే సంవత్సరంగా చాటుదాం
» 21 ఏళ్లకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం కల్పించాలి : రేవంత్‌రెడ్డి
» కేరళలో పాంథువల్ మెరిట్ అవార్డుల ప్రదానోత్సావానికి హాజరు



విద్యార్థినికి పాంథువల్ మెరిట్ అవార్డు అందజేస్తున్న కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ దేశంలో 18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికీ ఓటుహక్కు కల్పించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ మాత్రం పౌరుల నుంచి ఓటుహక్కును కొల్లగొడుతున్నారని ఆరోపించారు. ప్రతి భారతీయుడి ఓటుహక్కును కాపాడి రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు అందరం కలిసికట్టుగా పోరాడదామని పిలుపునిచ్చారు. 18ఏళ్లకు ఓటు హక్కు కల్పించిన వారికి, ఓటు హక్కును కొల్లగొట్టిన వారికి మధ్యే 2029 ఎన్నికలు జరగబోతున్నాయని తెలిపారు. 2029ని రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే సంవత్సరంగా చాటుదామన్నారు. ఆదివారం కేరళలోని అలప్పుళలో ఏఐసీసీ ప్రధానకార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరిగిన పాంథువల్ (ఎంపీ) మెరిట్ అవార్డుల కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీ వేణుగోపాల్ ప్రారంభించిన ఈ అవార్డులు పది, పన్నెండు తరగతుల్లోని విద్యార్థుల్లో అత్యుత్తమ ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడానికి ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి పెద్దఎత్తున కృషి చేస్తున్నామని, పేదలకు నాణ్యమైన విద్యనందించాలని సంకల్పించామని తెలిపారు. 55 రోజుల్లో 11,055 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. రాష్ట్రంలో యంగ్‌ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించబోతున్నామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే వయసును 21ఏళ్లకు తగ్గిస్తూ రాజ్యాంగాన్ని సవరించుకోవాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ కేవలం యువత శక్తిని నమ్ముకుని పోరాటం సాగిస్తోందన్నారు.

ఆగస్టులో రికార్డు వానలు

» సాధారణం కంటే 75% అధిక వర్షపాతం

హైదరాబాద్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఆగస్టులో సాధారణం కంటే 75శాతం అధిక వర్షపాతం నమోదైంది. ఆగస్టులో సాధారణ వర్షపాతం 21.5సెం.మీ పడాల్సి ఉండగా.. 37.85 సెం.మీ కురిసింది. అంటే రోజుకు సగటున 1.2 సెం.మీ. వాన పడింది. గత ఏడాదితో సగటు పోల్చితే ఈసారి 80శాతం అధిక వర్షపాతం నమోదైంది. కాగా, ఈ ఏడాది జూన్ నుంచి ఆగస్టు వరకు సాధారణ వర్షపాతం 57.3సెం.మీ నమోదు కావాలి. అయితే ఇప్పటి వరకు 72 సెం.మీ వర్షం కురిసింది. అంటే 26శాతం అధిక వర్షపాతం నమోదైంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 621 మండలాలుండగా.. 136 చోట్ల అత్యధిక (60% ఎక్కువగా), 238 చోట్ల అధిక (20-59శాతం మధ్య), 221 మండలాల్లో సాధారణ వర్షపాతం, మరో 26 మండలాల్లో 20-60శాతం లోటు వర్షపాతం నమోదైంది. కామారెడ్డి జిల్లాలో అత్యధికంగా 104 సెం.మీ పడింది. కాగా, రాష్ట్రంలో నేడు, రేపు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీవర్షాలు కురుస్తాయని పేర్కొంది.



బాన్సువాడ - బొల్లక్‌పల్లి మంజీరా బ్రిడ్జి ఇదే..

పరవళ్లు తొక్కుతున్న మంజీరా నది

బ్రిడ్జిపై పగుళ్లు ఇలా

మంజీరా బ్రిడ్జి మరమ్మతులకు నోచుకునేదెన్నడో

● బ్రిడ్జిపై పగుళ్లు ఏర్పడిన వైనం
● అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకోలు

బాన్సువాడ టౌన్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ - బొల్లక్‌పల్లి రహదారిలో మంజీరా నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఏళ్లు గడుస్తున్నాయి. ప్రతీ నిత్యం ఈ దారి గుండా బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, పిట్లం మండలాలతో పాటు ఇతర నియోజకవర్గ ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ బ్రిడ్జి కొన్ని చోట్ల పగుళ్లు ఏర్పడడంతో వాహనదారులు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిజాంసాగర్ గేట్లు తెలరవడంతో వరద నీరు దాదాపుగా మంజీరా బ్రిడ్జిని తాకాయి. ఇలాంటి సమయాల్లో ప్రమాదకరంగా ఉన్న బ్రిడ్జిపై ప్రయాణాలు చేయాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తోందని వాహనదారులు వాపోతున్నారు. అధికారులు వర్షాకాలంలో కాకుండా నీటి తీవ్రత లేని సమయాల్లో మంజీర బ్రిడ్జికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కదిలిస్తే కన్నీరే..

» వరద బాధితులకు అందని ప్రభుత్వ సహాయం



లింబూర్ అంగన్‌వాడి కేంద్రంలో తడిసిన బియ్యం బస్తాలు

మద్నూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉమ్మడి మద్నూర్ మండలంలో మంజీరా పరివాహక ప్రాంతంలోని ఆయా గ్రామాల్లోకి వరద నీళ్లు రావడంతో ఆ ప్రాంతం ప్రజలను అధికారులు సహాయ కేంద్రాలకు తరలించారు. ఆదివారం ఆయా గ్రామస్తులు వర్షం త గ్గుముఖం పట్టడంతో గ్రామాలకు తరలి వెళ్లారు. తమ గ్రా మంలోని తమ ఇండ్లను చూసి బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. వరద తాకిడికి గ్రామాల్లో తమ ఇండ్లలోకి నీళ్లు వచ్చి సామగ్రి పూర్తిగా తడిసిపోవడంతో పాటు తినే బియ్యం, జొన్నలు సైతం తడిసిపోయి తినడానికి గింజలు లేవని ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజులపాటు సహాయ కేంద్రాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో భోజనాలు, అల్పాహారా లు ఏర్పాటు చేశారని ఇప్పుడు తమ గ్రామాలకు వచ్చిన తర్వాత ప్రభుత్వం ఎటువంటి ఆహార పదార్థాలు అందజేయలేదని ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి మద్నూరు మండలంలోని సిర్పూర్, తడిహిపర్గా, లింబూర్, గ్రామాల్లో వాగుకు దగ్గరలో ఉన్న ఇళ్లల్లోకి వరద నీళ్లు చొరబడి ఆహార పదార్థాలు తడిసిపోయాయని ఆవేదన చెందుతున్నారు. డోంగ్లి మండలం లింబూర్ అంగన్‌వాడి కేంద్రంలోకి నీళ్లు చొరబడి బియ్యం పూర్తిగా తడిసిపోయినట్లు ఆయా వెల్లడించారు. ఆదివారం ఆంధ్రజ్యోతి ఆయా గ్రామాలను సందర్శించగా గ్రామీణులు తమ గోడు వెల్లబోసుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. మూడు రోజులపాటు వరదల వల్ల తాము ఇళ్లను వదిలేసి సహాయ కేంద్రాల్లో గడిపామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి సహాయ సహకారాలు అందజేయలేదని స్వచ్ఛంద సేవా సంస్థ వారు మాత్రమే భోజనాలు, అల్పాహారాలు పాలు, బిస్కెట్లతో పాటు దుప్పట్లు పంపిణీ చేయగా జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు మహిళలకు చీరలు పంపిణీ చేశారని వెల్లడించారు. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆర్థిక సాయం అందలేదని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం తమ గ్రామాలకు చేరుకున్నామని తినడానికి ఆహార పదార్థాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం తమకు కావాల్సిన నిత్యవసర స రుకులను పంపిణీ చేయాలని కోరుతున్నారు.



గ్రామాలకు చేరుకుంటున్న వరద బాధితులు

రైతు గుండె కోత

» వరుస వర్షాలతో అన్నదాతకు భారీ నష్టం
» వాగుల ప్రవాహంతో పొలాల్లో వరి నారు



అడవి లింగాల శివారులో నీటిలో కుళ్లిపోతున్న వరి



కళ్యాణిలో వరి పంటలో ఇసుక మేటలు..

ఎల్లారెడ్డి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలు తీవ్ర నష్టాన్ని ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ అడవి లింగాల పలు గ్రామాల్లో చెరువు కట్టలు తెగి కళ్యాణి వాగులో చేరడంతో వాగుకు వచ్చిన వరద రైతులను కన్నీటి పర్యాంతం చేసింది. వందలాది ఎకరాల పంట పొలా లు నీట మునిగి వరి నారు కుళ్ళిపోగా, వరి పంట పొలాల్లో ఇసుక మేటలు వేసి పెద్ద పెద్ద గుండ్లు, ఏర్పడి వ్యవసాయ భూములు పనికిరాకుండా పోయాయి. కళ్ల ముందే పంటలు నీట మునిగి ఇసుక మేటలు వేయడంతో అన్నదాతలు కన్నీరు మున్నీరు అ వుతున్నారు. కళ్యాణి వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఈ వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలు అయినా అడవి లింగాల, కళ్యాణి, తిమ్మారెడ్డి, ఆజామాబాద్, అన్నాసాగర్ గ్రామాల పరిధి రైతుల వందలాది ఎకరాలు ఎక్కువ శాతం వారి పంటలు నీట మునిగి తీవ్రంగా దెబ్బతిన్నాయి. అంతేకాకుండా కల్యాణి ప్రాజెక్టు గేట్లు అధికారులు ముందస్తుగా ఎత్తకపోవడం వల్ల భారీ వరద ఉద్రిక్తతతో ప్రాజెక్టు కట్ట ఇరువైపులా తెగి ప్రాజెక్టు కింది పంటల మీదుగా భారీ వరద వెళ్లడంతో వందల ఎకరాల వరి పంటలలో ఇసుక, మట్టి, చెట్ల కొమ్మలు కొట్టుకు వచ్చి చేరడంతో పంటలు కోలుకోకుండా పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. అధికారులు ముందస్తుగా కళ్యాణి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేస్తే భారీ పంట నష్టం కాకుండా ఉండేదని రైతులు ఆం దోళన చెందుతున్నారు.

● పొలాల్లో ఇసుక మేటలు

వరద ఉధృతి తగ్గిన తర్వాత రైతులు అసలు నష్టం కళ్ళకు కనిపిస్తున్నాయి. అయితే లోతట్టు ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ పొలాల్లో వరద నీరు చేరి ఇసుక మేటలు వేసింది, కొన్నిచోట్ల ఒకటి నుంచి రెండు అడుగుల ఎత్తులో ఇసుక పేరుకుపోవడంతో వరి పొలాలు కనిపించకుండా సాగుకు పనికి రాకుండా పోయాయి. మరి కొన్ని చోట్ల వరి నీటిలో మునిగి కుళ్లిపోయింది. సుమారు వేల ఎకరాలకు పైగా వరి పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. కల్యాణి వాగు ఉధృత వరదల వల్ల పంటలు నీట మునిగి పూర్తిగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా వాగు ఉద్రిక్తత ప్రవాహం భారీగా రావడంతో కళ్యాణి గ్రామంలో ని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పలు నివాసాలలోకి నీళ్లు చేరి కొన్ని నివాసాలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం పంట ఆస్తి నష్టం పరిహారం అందించి ఆదుకోవాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

గణేష్ మండపం వద్ద అన్నప్రసాద వితరణ

ఎల్లారెడ్డి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఉన్న గణేష్ మండలి ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ చేశారు. అంతకుముందు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం నైవేద్యం సమర్పించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల భక్తులు ప్రజలు పాల్గొని సుమారు ఐదు వందల మంది భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్, కరణం అరవింద్ గౌడ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వారు నాటారు.. వీరు నరికారు

● విద్యుత్ తీగలకు తగులుతున్నాయని చెట్ల నరికివేత



పచ్చల నడ్కుడ గ్రామ శివారులో రహదారి పక్కన చెట్లను నరికివేసిన చెట్లు



జాన్కంపేట్ గ్రామ సమీపంలో..

వేల్పూర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం కింద హరితహారం పేరిట కూలీలకు పని కల్పించాలనే లక్ష్యంతో రహదారులకు ఇరువైపులా లక్షలాది మొక్కలు నాటించారు. అవి చెట్లుగా ఎదిగాయి. అయితే విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగుతుండడం తో ట్రాన్స్‌కో సిబ్బంది చెట్లను నరికి వేస్తున్నారు. విద్యుత్ వైర్లకు చె ట్ల కొమ్మలు తాకుతున్నాయని మండలంలోని జాన్కంపేట్, వేల్పూర్, పచ్చల నడ్కుడ గ్రామాల మీదుగా ఆర్మూర్, భీమ్‌గల్‌కు వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా భారీగా పెరిగిన చెట్లను విద్యుత్ శాఖ సిబ్బంది కొట్టివేస్తున్నారు. ముందు చూపులేకుండా ఉపాధి హామీ సిబ్బంది విద్యుత్ తీగలను గమనించకుండా తమ లక్ష్యం పూర్తిచేయడంతో ఈ దుస్థితి నెలకొంది. పలాన తేదీలోపు ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలు నాటి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో కిందస్థాయి అధికారులు ఏ మాత్రం ముందు చూపు లేకుండా విద్యుత్ తీగలను గమనించకుండా మొక్కలు నాటి తమ లక్ష్యాన్ని పూర్తి చేస్తూ చేతులు దులిపేసుకుంటున్నారు. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నాటిన మొక్కలు నేలపాలవుతున్నాయి. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో మొక్కలను నాటించాలని ప్రజలు కోరుతున్నారు.



నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న దృశ్యం

బాధిత కుటుంబాలకు సరుకుల పంపిణీ

ధర్పల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ముంపుకు గురైన వాడి గ్రామంలో బాధిత కుటుంబాలకు ఆదివారం ధర్పల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను అందజేశారు. గ్రామంలోని 90 మంది కుటుంబాలకు ఈ సందర్భంగా పప్పులు, నూనె, చక్కెర, బియ్యం తదితర వస్తువులను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. తమ వంతు సహాయంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రోళ్ల గోపాల్, మోహన్‌రెడ్డి, శ్రీకాంత్, రమేష్, భూమన్న, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

● నుడా చైర్మన్ కేశవేణు



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నుడా చైర్మన్

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నుడా చైర్మన్ కేశవేణు అన్నారు. జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఆదివారం బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో గెజిటెడ్ హెడ్‌మాస్టర్లుగా పదోన్నతులు పొందిన బీసీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నుడా చైర్మన్ కేశవేణు హాజరై మాట్లాడారు. పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పదోన్నతులు, బదిలీలు ఇచ్చామని గుర్తు చేశారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు దశలవారిగా విడుదల చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ ప్రభుత్వం అని తెలిపారు. పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్ మాట్లాడుతూ బీసీలకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి రాఘవపురం గోపాలకృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షుడు మోహన్, గౌరవ అధ్యక్షుడు బాబు, రవికుమార్, రామకృష్ణ, రమణాస్వామి, రమేష్, సత్యనారాయణ, విజయ్‌కుమార్, రామకృష్ణ, శంకర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంతంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీజేపీ పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, బీజేపీ నాయకుల మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. అనంతరం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగోళ్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో ప్రజాస్వామ్యం లేదని ఎన్నికలు సరిగ్గా జరగలేదని అమెరికాలో రాహుల్‌గాంధీ భారతదేశ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు. దేశంలో ప్రజలు మద్దతు ఇవ్వకుండా రాహుల్‌గాంధీని తిరస్కరిస్తే అధికారం కోల్పోయి దేశం పట్ల విషప్రచారం చేస్తున్నారని అన్నారు. రాహుల్‌గాంధీ తక్షణమే భారతీయ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారతీయ సంస్కృతిలో స్త్రీని గృహలక్ష్మీగా, మాతృదేవోభవగా పూజిస్తారని అటువంటి మహిళల గౌరవాన్ని కించపర్చడం దేశ ప్రజల భావజాలానికి అవమానమని అన్నారు. ఆడవారిని తక్కువ చేసి మాట్లాడేవారికి సమాజంలో స్థానం ఉండదని అన్నారు. రాజకీయ నేతగా ఉన్న రాహుల్‌గాంధీ కనీస మర్యాదలు పాటించకపోవడం దురదృష్టకరమని వివరించారు. ఇప్పటికైనా రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు న్యాలంరాజు, గడ్డం రాజు, ఇప్పకాయల కిశోర్, నాగరాజు, పవన్ ముండాడ, టింకుల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు నగరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):నేడు నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టౌన్-1 ఏడీఈ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని పూలాంగ్ రోడ్ నుంచి దేవిటాకీస్ చౌరస్తా వరకు గణపతి విగ్రహాల తరలింపు యాత్రకు అడ్డురాకుండా విద్యుత్ లైన్‌లను ఎత్తు పెంచడానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ఉదయం 10గంటల నుంచి 1గంట వరకు వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

ఫిట్స్ వచ్చి వ్యక్తిని కాపాడిన ట్రాఫిక్ పోలీసులు

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో రోడ్డుపై ఫిట్స్ వచ్చి పడిపోగా ట్రాఫిక్ పోలీసులు కాపాడారు. కంఠేశ్వర్ ప్రాంతంలో రోడ్డుపైన అకస్మాత్తుగా గుర్తుతెలియని వ్యక్తికి ఫిట్స్ వచ్చి పడిపోగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, హెడ్‌కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు, కానిస్టేబుల్ శేఖర్‌బాబు, దినేష్, ఉమెన్ కానిస్టేబుల్ స్వప్నలు పడిపోయిన వ్యక్తికి సపర్యలు చేసి 108 అంబులెన్స్‌ను పిలిపించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఫిట్స్ వచ్చి న వెంటనే రోడ్డుపై పడిపోయిన వ్యక్తికి సకాలం లోసపర్యలు చేసి కాపాడిన ట్రాఫిక్ పోలీసులను ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్‌అలీ అభినందించారు.



ఫిట్స్ వచ్చి వ్యక్తికి సపర్యలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

డొంకేశ్వర్‌లో పూజలందుకుంటున్న కర్ర గణపతి

- విఘ్నేశ్వరుడికి భక్తుల విశేష పూజలు
- భక్తుల కోరికలు తీర్చుతున్న కర్ర (సత్య) గణపతి
- జిల్లాలో ఎక్కడాలేని విధంగా కర్ర గణపతి ఏర్పాటు
- ఇతర జిల్లాల నుంచి భారీగా తరలి వస్తున్న భక్తులు

డొంకేశ్వర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రలో ఏర్పాటు చేసిన కర్ర గణపతి విశేష పూజలందుకుంటున్నారు. ఏటా చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా డొంకేశ్వర్ మండల కేంద్రంలో కర్ర గణపతిని సత్య గంగవ్వ కల్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. 2018 నుంచి కర్ర గణపతిని ప్రతిష్టిస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన జ్ఞానేశ్వర్ అని కళాకారుని దగ్గర ఈ కర్ర గణపతిని తయారు చేయించారు. కర్ర గణపతి తయారీకి ఐదు రకాల చెట్ల మొదళ్లను ఉపయోగించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన కర్ర గణపతిని పూజిస్తే రోగాలు రావని. ముడుపు కడితే కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. దీంతో ఏటా వేల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటున్నారు. వినాయక చవితి వస్తే చాలు డొంకేశ్వర్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుంది.



కర్ర గణపతిని దర్శించుకుంటున్న భక్తులు

ఊరంతా నిష్టతో కర్ర గణపతికి పూజలు..



కర్ర గణపతికి పూజలు చేస్తున్న గ్రామస్థులు

ఊరంతా కర్ర గణేష్‌నుకి పదకొండు రోజుల పాటు నిష్టతో చేతికి కంకణం కట్టుకొని పూజలో నిమగ్నం అవుతారు. ప్రతి ఏటా 200 నుంచి 300 మంది వరకు కంకణం కట్టుకొని ఉపవాస దీక్షలు చేపడతారు. ఉదయం, సాయంత్రం వేళలో మహిళలు కుంకుమ పూజలు చేస్తారు. రోజుకో రకంగా నైవేద్యాలు సమర్పిస్తారు. ప్రతిరోజూ వేద పండితులతో యజ్ఞాలు, రాత్రి సమయంలో భజనలు నిర్వహిస్తారు. జిల్లా నలుమూలల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి సైతం భారీగా భక్తులు తరలి వస్తున్నారు. ముడుపులు కడుతున్నారు. కానుకలను సమర్పిస్తున్నారు. కర్ర గణేశునికి నిమజ్జనం ఉండదు. ఉత్సవాలు ముగియగానే ఊరేగింపుగా వెళ్లి విగ్రహాన్ని గంగా నది ఒడ్డుకు తీసుకువెళ్లి గంగ నీళ్లు చల్లి ప్రత్యేక గదిలో కర్ర గణపతిని భద్రపరుస్తారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులకు సర్వ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. కాగా, కర్ర గణపతి నూతన ఆలయాన్ని డొంకేశ్వర్ గ్రామానికి చెందిన ప్రియాంక బోజారెడ్డి నిర్మిస్తున్నారు.

నిష్టతో పూజిస్తే కోరికలు తీరుతాయి..



పదకొండు రోజుల పాటు నిష్టతో కర్ర గణపతిని పూజిస్తే కోరికలు తీరుతాయని భక్తుల్లో నమ్మకం. అందుకే చెక్క గణపతికి సత్య గణపతి అని పేరు వచ్చింది. సత్య గణపతి గుడి నిర్మాణానికి దాతా కూడా ముందుకు వచ్చారు.

– సుమన్ , డొంకేశ్వర్

భక్తుల సంఖ్య పెరిగింది..



కోరికలు నెరవేరడంతో ఏటా భక్తుల సంఖ్య పెరుగుతోంది. మహారాష్ట్రలోని పాలాజ్ గణపతి మాదిరిగానే ఇక్కడ పూజలు నిర్వహిస్తాం. వచ్చే ఏడాది నుంచి దాత నిర్మించిన గుడికి కర్ర గణపతిని ఏర్పాటు చేస్తాం.

– కల్లెం మహిపాల్‌రెడ్డి, డొంకేశ్వర్

కోరిక నెరవేరింది..



నిష్టతో పూజిస్తే భక్తుల కోరికలు తీరుతున్నాయి. గతంలో కర్ర గణపతిని దర్శించుకుని మొక్కుకున్నా. నా కోరిక నెరవేరింది. దీంతో కర్ర గణపతికి ప్రత్యేక నూతన ఆలయాన్ని నిర్మిస్తున్నా.

– ప్రియాంక బోజారెడ్డి, డొంకేశ్వర్

ఘన్‌పూర్‌లో యువకుల రక్తదానం

డిచ్‌పల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఘన్‌పూర్ గ్రామంలో ఆదివారం యువసేన యూత్ సంఘ ప్రతినిధులు 25 మంది గణపతి విగ్రహాల వద్ద రక్తదానం చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ బుస్స ఆంజనేయులు హాజరై యువకులను ఎంతగానో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని ప్రతి ఒక్కరు ఇచ్చే రక్తం ముగ్గురు ప్రాణాలను రక్షిస్తుందని రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువసేన యూత్ సభ్యులు జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రతియేటా గణపతి విగ్రహాల ఏర్పాటుతో పాటు అన్నదానాలతో పాటు రక్తదానం ఏర్పాటు చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. యువసేన యూత్ ప్రతినిధి సాయినాథ్ మాట్లాడుతూ ప్రతియేటా గణపతి విగ్రహాలతో పాటు అన్నదానం చేయడం సామాజిక బాధ్యతగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు రమణ, సాయి, చంద్రు, నరేష్, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న యూత్ సభ్యులు

గణనాథునికి ఘనమైన పూజలు

నిజామాబాద్‌కల్చరల్/డిచ్‌పల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):గణనాథునికి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని ఘనమైన పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు 5వ రోజుకు చేరుకోవడంతో మండపాల్లో కొలువుదీరిన గణనాథులకు భక్తులు విశేష పూజలు నిర్వహించి సామూహిక పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో గణనాథునికి గరిక పూజ, ఆకు, మోదుక పూజలు జరిపి భక్తిని చాటుకున్నారు. ఆదివారం సెలవుదినం కావడంతో మండపాల వద్ద ప్రత్యేక పూజలతో పాటు అన్నప్రసాదాలు భారీ ఎత్తున జరిగాయి. జిల్లా కేంద్రంలోని ద్వారకనగర్‌లో గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాదంలో నిర్వాహకులు సాయికృష్ణమూర్తి, భాగ్యమ్మలు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, మానస, లక్ష్మణ్, ఉమారాణి, మౌని, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు. గాజుల్‌పేట్‌లోని భాగ్యలక్ష్మి గణేష్ మండలి ఆధ్వర్యంలో గణపతి హోమాన్ని జరిపారు. వికాస్, దీపక్‌ల వేదమంత్రోచ్చరణలతో గణపతి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలం విజయ్‌భూషణ్, ప్రసాద్, శ్రీనివాసచార్య, విష్ణువర్ధన్, శ్రీదేవి, వీణా, విజయ, లక్ష్మీచరణ్, భాగ్యరాజ్, భాగ్యశ్రీ, రమ్యశ్రీ, కృష్ణశ్రీ, తదితరులు పాల్గొన్నారు. స్థానిక గుర్బాబాది రోడ్‌లో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చరణలతో గణపతి, గౌరీ, మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మహిళలు ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చుకున్నారు.ఈకార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గుర్బాబాది రోడ్‌లో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

సుద్దపల్లి వినాయక మండపం వద్ద అన్నదానం

డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు, యజ్ఞం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సృజన్, ప్రమోద్, బంటి, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నిజామాబాద్ కల్చరల్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):ఆశావర్కర్లకు 18వేల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న నిర్వహించే ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వేతనాలు పెంచాలని ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన సమస్యను పరిష్కరించడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక, బాలామణి, సుకన్య, స్వప్న, విజయలక్ష్మి, సరిత, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ఇందల్వాయి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన మర్కల రాజు నివాసపు ఇళ్లు ఇటీవలే అగ్ని ప్రమాదంలో కాలిపోయిన విషయం తెలిసిందే. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ జన్మదినం సందర్భంగా కార్యకర్తలు కలిసి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కన్నె చిన్ని, ఉప్పు సవిత, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధ్యక్షుడి జన్మదినాన ప్రత్యేక పూజలు

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పటేల్ జన్మదినం సందర్భంగా బీజేపీ నాయకులు ఆమందు విజయ్ ఆధ్వర్యంలో గుమస్తా కాలనీ దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు ఆమందు విజయ్‌కృష్ణ మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచి రాజకీయాల్లోకి వచ్చి జిల్లా అధ్యక్షుడిగా ఎదిగి నిత్యం కార్యకర్తలకు అండగా ఉండే దినేష్ కులాచారి జన్మదినం సందర్భంగా ఆలయంలో అర్చన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి బాపురావు, కోశాధికారి ద్రాత్రిక వేణుగోపాల్, లవంగ సదాశివ, అనిల్‌కుమార్, సంతోష్, హరీష్, మహిళలు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల సీతారామ కాలనీలో పేయింటర్ పనులు చేస్తూ విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందాడు. నూతన గృహానికి పేయిటింగ్ వేసేందుకు వచ్చిన మహారాష్ట్రకు చెందిన నాందేవ్ (45) ఇంటిపైన ఉన్న విద్యుత్ తీగలు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో 5వ టౌన్ ఎస్సై గంగాధర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గంగాధర్ తెలిపారు. ఇంటికి ఆనుకొని విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండటంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

మానవత సదన్‌లో జన్మదిన వేడుకలు

డిచ్‌పల్లి, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండలం మానవతా సదన్‌లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ జన్మదినం సందర్భంగా ఆదివారం విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కర్ని చంద్రకాంత్, బీజేవైఎం అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ శ్యామ్‌రావు, మహిళా మోర్చ అధ్యక్షురాలు సవిత, శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదంపై కాంగ్రెస్ సంబరాలు

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడంపై నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు నిర్వహించారు. నగరంలోని పూలాంగ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీలో ఆమోదం తెలపడంపై సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశవేణు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం బిల్లును ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని తెలిపారు. వెనుకబడిన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, క్రమశిక్షణ

ఎనిమిది ఫీట్ల కన్న ఎత్తు విగ్రహాల రూట్ మళ్లింపు

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన శోభాయాత్ర నేపథ్యంలో 8 ఫీట్ల కన్న ఎక్కువ ఎత్తుగల విగ్రహాలకు రూట్ మళ్లిస్తున్నట్లు సీపీ సాయిచైతన్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 8 ఫీట్ల కంటే ఎత్తుగల విగ్రహాలు పాత నిజామాబాద్ ప్రాంతంవారు గాజుల్‌పేట్, శివాజీనగర్, గోల్‌హనుమాన్, అంగనడిబజార్, ఎల్లమ్మగుట్ట, పూలాంగ్, రాజరాజేంద్రచౌరస్తా చుట్టు ప్రాంతాలు, సాయినగర్, గాయత్రీనగర్, కోటగల్లి, హౌజింగ్ బోర్డు, బోర్గాం, న్యాల్‌కల్, నాగారం మొదలగు కాలనీల వారు పూలాంగ్, ఎన్టీఆర్ చైరస్తా, రైల్వేస్టేషన్, బస్టాండ్, రైల్వే ఓవర్ బ్రిడ్జి, శివాజీచౌక్, దుబ్బ, జీజీ కాలేజీ చైరస్తా, బైపాస్ రోడ్, డీఎస్ చౌరస్తా, ముబారక్‌నగర్, మానిక్‌భండార్, దాస్‌నగర్, మాక్లూర్, నందిపేట్, ఉమ్మెడ గ్రామాల సరిహద్దులోని గోదావరి బ్రిడ్జికి వెళ్లవచ్చని తెలిపారు. బాసర వెళ్లేవారు నందిపేట్ నుంచి నవీపేట్, బాసర గోదావరి బ్రిడ్జికి వెళ్లాలని సూచించారు. 8 ఫీట్ల లోపు విగ్రహాలు పాత రూట్ ప్రకారం నెహ్రూపార్క్, అర్సాపల్లి, జాన్కంపేట్, నవీపేట్ మీదుగా బాసరకు వెళ్లాలని సూచించారు. జాన్కంపేట్‌లో బ్రాడ్‌గేజ్ రైలు, హైటెన్షన్ రైల్వేలైన్ ఉండటంతో 8 ఫీట్ల కంటే ఎక్కువ ఎత్తుగల విగ్రహాలను నిషేధించడం జరిగిందని తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిమజ్జనం ఆలస్యం చేయకుండా ప్రశాంతమైన వాతావరణంలో భక్తివాతావరణంలో జరుపుకోవాలని గణేష్ మండలి నిర్వాహకులకు తెలిపారు.

అనుమతి లేకుండా విగ్రహాలను ప్రతిష్ఠించొద్దు

సుభాష్‌నగర్, ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో అనుమతి లేకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రతిష్టించరాదని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాల లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేయరాదన్నారు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ అనుమతులు తప్పనిసరిగా పొందవల్సి ఉంటుందని తెలిపారు. ఎక్కువ శబ్ధంతో వచ్చే డీజేలను ఏర్పాటు చేయరాదన్నారు. రాత్రి సమయంలో గృహాల సముదాయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని అన్నారు. రాత్రి 10గంటల నుంచి ఉదయం 6గంటల వరకు డీజేసౌండ్ సిస్టమ్‌లు పూర్తిగా నిషేదం అని తెలిపారు. డీజేలకు పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. ఊరేగింపులు, సభల నిర్వాహణలకు తప్పనిసరి అనుమతులు ఉండాలన్నారు. లౌడ్ స్పీకర్ పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుంచి ముందస్తుగా అనుమతులు తీసుకోవాలన్నారు. 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలన్నారు. సార్వజనిక ప్రదేశాల్లో సెక్యూరిటీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. డ్రోన్‌ల వినియోగంపై ఆంక్షలు ఉన్నాయని డ్రోన్‌ల వినియోగంపై ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. నకిలీ ఏజెంట్ల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నకిలీ ఏజెంట్లకు అద్దెకు ఇచ్చేవారు వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ ఉత్తర్వులు ఈనెల 1 నుంచి 15 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు.

న్యూజెర్సీలో వినాయక నిమజ్జనం

మోర్గాడ్ , ఆగస్టు31, (ఆంధ్రజ్యోతి): అమెరికాలోని న్యూజెర్సీ నగరంలో మోర్గాడ్ ప్రాంత వాసులు వినాయక నిమజ్జనం ఉత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఉద్యోగ ఉపాధి కోసం ఇతర దేశాలలో నివాసం ఉంటున్నప్పటికి భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా అన్ని పండుగలు నిర్వహిస్తున్న ప్రవాసాంధ్రులు వినాయక నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మోర్గాడ్‌తో పాటు చుట్టుపక్కలకు చెందిన తెలంగాణ వాసులుంటున్న కాలనీలో గడిచిన ఐదు రోజులుగా వినాయక ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించి వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

ఒలంపిక్ లక్ష్యంగా క్రీడాకారులు ముందుకు సాగాలి

సుభాష్‌నగర్,ఆగస్టు 31 (ఆంధ్రజ్యోతి):క్రీడాకారులు ఒలంపిక్ లక్ష్యంగా ముందుకు సాగాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. నగరంలోని పాత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా క్రీడల, యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ భారత హాకీ జట్టుకు విశిష్ట సేవలు అందించి ఒలంపిక్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు అధించారని తెలిపారు. అనంతరం క్రీడారంగానికి విశిష్ట సేవలు అందించిన వ్యాయామ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి పవన్‌కుమార్, ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, మాజీ పీడీలు ఉమామహేశ్వర్‌రెడ్డి, శంకర్, సురేష్, బాక్సింగ్ శిక్షకులు శంషొద్దీన్, పీడీలు స్వామి, రమేష్, చిన్నయ్య, నాగేష్, అజ్మత్, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న అడిషనల్ కలెక్టర్

సినిమా గైడ్

దేవి	: కొత్తలోక (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్	: కూలీ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్	: బ్రహ్మాండ (11.15, 2.15, 6.15, 9.15)
లలితామహల్	: సుందరకాండ (11.15, 2.15, 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్

స్ర్కీన్-1	: బ్రహ్మాండ (11.00, 10.30)
	: కొత్తలోక (1.25, 4.25)
	: కూలీ (7.20)
స్ర్కీన్-2	: కూలీ (1.35)
	: సుందరకాండ (4.40, 10.30) : కొత్తలోక (7.30)
స్ర్కీన్-3	: మహావతార్ నరసింహా (1.30, 4.30, 7.30, 10.30)

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణుమాల్)

స్ర్కీన్-1	: కొత్తలోక (10.40, 7.25, 10.30)
	: మహావతార నరసింహా (1.45, 4.35)
స్ర్కీన్-2	: పరం సుందరి (హిందీ) (10.40, 1.35, 4.30, 7.25, 10.20)
స్ర్కీన్-3	: త్రిబణదారి బార్బరిక్ (11.00, 7.30)
	: కన్యాకుమారి (1.45)
	: సుందరకాండ (4.35, 10.15)
స్ర్కీన్-4	: కేపీ అగ్రహారంలో అంబేద్కర్ (10.05)
	: అర్జున్ చక్రవర్తి (1.00)
	: కూలీ (3.45, 10.50)
	: వార్-2 (హిందీ) (7.15)



బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.105,900	రూ.97,900	రూ.1255

రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	రూ.165	రూ.250	రూ. 270
వెన్‌కాబ్(కిలో)	రూ.170	రూ.260	రూ. 280

